మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం - 27 - జూలై - 2025 : పేజీలు 8

# సంతృప్తి పాలనకు ప్రజా మద్దతు



**రాయదుర్గం పట్టణంలో ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం జూలై 26 మనం న్యూస్ :** ఐదేళ్ల వైకాపా రాక్షస పాలనలో ఎన్నో చేదు అనుభవాలతో విసిగివేసారిన ప్రజానీకం చంద్ర బాబు పాలనపట్ల సంతృప్తి వ్యక్తపరుస్తున్నారనీ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత నిస్తున్న కూటమి ప్రభుత్వానికి జై కొడుతున్నారనీ

మిగతా 2లో

# పేదల అభివృద్ధికి మార్గం - పీ4 పాలసీ

✦ బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను వేగవంతంగా గుర్తించండి ✦ జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పేదల అభివృద్ధికి మార్గం - పీ4 పాలసీ..బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను వేగంగా గుర్తించి నమోదు చేయాలని..జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సూచించారు.శనివారం లేపాక్షి మండలం, కంచి సముద్రంలో పీ4 కార్యక్రమంపై జరిగిన గ్రామసభలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ పీ4 పాలసీ ద్వారా పేదల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని విద్యావంతులు, ఎన్నారై లు, ఉపాధ్యాయులు, సంపన్నులు.. ఇలా అన్ని వర్గాలు ఇందులో భాగస్వాములై పేదరిక నిర్మూలనలో తోడ్పడాలని కోరారు.

**శ్రీ సత్యసాయి జిల్లా (లేపాక్షి,) జూలై 26 మనంన్యూస్ :** పీ4 పాలసీ కింద "బంగారు కుటుంబాల దత్తత", మార్గదర్శుల ఎంపిక, మరియు లబ్ధిదారుల నమోదు వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. విద్యా, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడినవారికి చేయూతనిస్తూ, వారి జీవితాలను ఉన్నత స్థానాలకు అవకాశం అందరికీ ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనను ముఖ్య లక్ష్యంగా చేసుకుని "జీరో పావర్టీ పీ4 పాలసీ" అమలుకు కృత నిశ్చయంతో ముందడుగు వేస్తోందన్నారు. పబ్లిక్ (ప్రభుత్వం), ప్రజలు, దాతలు కలిసి పనిచేసే భాగ స్వామ్యంతో - సమాజంలో అట్టడుగున వున్న 20 శాతం పేద కుటుంబాలను, అత్యున్నతంగా ఉన్న 10 శాతం సంపన్నుల సహకారంతో అభివృద్ధి చేయడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు.వచ్చే ఐదేళ్లలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ మోడల్ ద్వారా వెనుకబడిన కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, ఆర్థిక, జీవనోపాధి రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా

మిగతా 2లో



## మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి



- ఈనెల 28వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ జులై 26 మనంన్యూస్ :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ

మిగతా 2లో

# పోలీసుల సమన్వయంతో నేరాలు అదుపు




**పుట్టపర్తి జూలై 26 మనం న్యూస్ :** ఈ సందర్భంగా వారి నుంచి పలు సూచనలు సలహాలు తీసుకొని, వాటిని భవిష్యత్తులో సద్వినియోగం చేసుకొని బాధితులకు న్యాయం చేకూర్చడంతో పాటు నిందితులకు తగిన రీతిలో శిక్ష పడే విధంగా పక్కాగా సాక్షాదారాలను

మిగతా 2లో

- జిల్లా ఎస్పీ వి.రత్న
- హాజరైన ప్రభుత్వ ప్రధాన శాఖల అధికారులు
- సమగ్రంగా చర్చ, పలు సలహాలు, సూచనలు స్వీకరణ ప్రజల మన్ననలే అంతిమ లక్ష్యం

శ్రీ సత్య సాయి జిల్లాలో చోటు చేసుకుంటున్న నేర సంఘటనలకు సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ ప్రధాన శాఖల సమన్వయంతో నేరాల అదుపుకు కృషి చేస్తున్నామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న తెలిపారు. సాధారణంగా నేరాలు జరగకుండా చూడడం ఒక ఎత్తైతే, జరిగిన నేరం పట్ల బాధ్యతగా వ్యవహరించి, తిరిగి నేరం భవిష్యత్తులో జరగకుండా చూడడం అనేది మరో ఎత్తుగా భావించవచ్చు.ఇటువంటి అంశాల పైన ఆయా శాఖలతో సమన్వయం చేసుకున్నప్పుడే ఆ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సాయి ఆరామం హాల్లో గడిచిన ఆరు నెలలో జరిగిన నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలకు నిర్వహించిన సమావేశంలో భాగంగా పలు ప్రభుత్వ ప్రధాన శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా న్యాయవ్యవస్థ నుంచి జడ్జీలతోపాటు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రాష్ట్ర రవాణా శాఖ, అదేవిధంగా నేరాల నియంత్రణకు ప్రధానమైన ఫోరెన్సీ ల్యాబ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం నిపుణులతో సమావేశం నిర్వహించామన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీకి అనూహ్య స్పందన

▪ చంద్రబాబు మోసాలను ఇంటింటికి వివరిస్తాం ▪ రంగేగౌడ్ హలుకురు కాంతరాజులు



**అమరాపురం,జులై 26,మనంన్యూస్:** అమరాపురం మండలం హేమావతి,ఆలద పల్లి గ్రామాలలో శనివారం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని వైసీపీ రాష్ట్ర వక్కలిగా అనుబంధ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.రంగే గౌడ్,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకురు కాంతరాజులుతెలిపారు. ప్రసిద్ధి గాంచిన శైవలి క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారికి వైసీపీ శ్రేణులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు.మహమంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథుగా మడకశిర పార్టీ ఇంచార్జి ఈరలక్కప్ప,యూత్స్ వింగ్ అధ్యక్షులు సుదీర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వై ఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ప్రజలు, ముఖ్యంగా మహిళలు,రైతులు,యువత నుంచి అనూహ్య స్పందన లభిస్తుండడం చూసి బాబుకు నిద్రపట్టం లేదని దీనిలో భాగంగానే వైసీపీ ప్రజాప్రతినిధులు,నాయకులుపై

మిగతా 2లో



# బాబు షూరిటీ మోసం గ్యారంటీకి అనూహ్య స్పందన

అక్రమ కేసులు బనాయిస్తున్న విషయం తెల్సిందేనన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగించాడని వాటిని ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వైసీపీ పై ఎంతైనా ఉందన్నారు. మండలంలోని హేమావతి, ఆలదపల్లి గ్రామాల్లో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంపై ఎంపీపీ ఈరన్న,ఆలపల్లి ద ఎంపీటీసీ కెంచప్పల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఏడాది పూర్తి చేసుకున్న ఆర కొరరగా పథకాలు అమలు చేస్తూ ప్రజలను మోసం చేశారన్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో ఏ పథకాలు వచ్చేవి? ప్రస్తుతం ఏ పథకాలు వస్తున్నాయి? తదితర వాటిపై ఇంటింటికి వెళ్లి వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించెందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు వివరించారు. అనంతరం వారు బాబు షూరిటీ మోసం గ్యారంటి క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎస్సి సెల్ అధ్యక్షులు శివన్న, తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు శివకుమార్, మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్, తదితరులు వైకాపా సీనియర్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల సమన్వయంతో నేరాలు అదుపు

సేకరించి శిక్ష పడేవిధంగా చేయడం జరుగుతుందన్నారు.

తగ్గిన నేరాల శాతం : ఇదిలా ఉండగా గత ఏడాదితో పోలిస్తే నేరాల సంఖ్య చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. సుమారు 27 శాతము నేరాలు తగ్గాయన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గడం జరిగిందని, ప్రధానంగా మరణాలు ఏడు శాతం తగ్గడం జరిగిందన్నారు. ముఖ్యంగా గలాటలు, కొట్టుకోవడం వంటి అంశంలో ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామస్థాయిలో పలు రకాలుగా ప్రజల్లో అవగాహన కల్పించి సాధ్యమైనంత వరకు దాడులు, ప్రతి దాడులు చేసుకోకుండా చేయడం జరుగుతోందన్నారు. ఇందుకోసం తరచూ పల్లెనిద్రలు, కార్డెన్ సర్చ్, అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ రావడం జరుగుతోందన్నారు.3500 సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు : రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకు జిల్లాలో 3500 సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 3016 సీసీ కెమెరాలు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.అంతేకాకుండా త్వరలో జిల్లాలోని ఐదు సబ్ డివిజన్ల పరిధిలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు సంబంధించిన కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసి, జిల్లా కేంద్రం నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుం దన్నారు. ఇప్పటికే హిందూపురం మడకశిర కేంద్రాలలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో అనగా మూడు నాలుగు రోజుల్లో కదిరిలో సైతం కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా కదిరి ప్రాంతంలో ఎక్కువ శాతం మహిళలు, పిల్లలు పట్ల జరుగుతున్న నేరాలను దృష్టిలో పెట్టుకొని ఉమెన్ అండ్ చైల్డ్ కంట్రోల్ సెల్ ను సైతం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు.డ్రోన్ల వినియోగం : ఇదే సందర్భంలో జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం వినియోగం కారణంగా బహిరంగ ప్రదేశాలలో పేకాట, మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో వీటి వినియోగం అధికంగా చేపట్టి మరింత ప్రతిష్టంగా నేరాలు అదుపుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రైవేట్ భాగస్వామ్యంతో డ్రోన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ అనుమతి సైతం కోరడం జరిగిందన్నారు.భవిష్యత్తులో మరింత భారీ బందోబస్తు : రాబోవు వినాయక చవితి, సాయి బాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో జిల్లాలో మరింత కట్టుదిట్టంగా శాంతిభద్రతలను పర్యవేక్షించి, ఏ చిన్న సంఘటన కూడా చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. సమావేశంలో పుట్టపర్తి డిఎస్పి విజయకుమార్, పెనుకొండ డిఎస్పి నర్సింగప్ప, కదిరి డిఎస్పి శివ నారాయణస్వామి పలువురు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## రుద్రంపల్లిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు



**కుందుర్పి, జులై 23,మనంన్యూస్:** మండల పరిధిలోని రుద్రం పల్లి గ్రామంలో క్షుద్ర పూజలు చేసి గుప్త నిధులు కోసం జరుపుతున్నట్టు సబ్ ఇన్స్పెక్టర్ జీవి నగేష్‌కు సుమారు 4.30 గంటల సమయంలో చరవాణి ద్వారా రాబడిన సమాచారం మేరకు, గ్రామంలోని బిసలమల్లప్ప గుడి వద్ద కొంత మంది వ్యక్తులు రుద్రంపల్లి గ్రామ వాసులు, నిధి ఉన్నదనే వారికి తెలిసిన అనంతపురం వాసులకు సమాచారం ఇచ్చి వారి ద్వారా గుప్త నిధులు తీసే వారైన కేరళ వారిని పిలిపించి రుద్రంపల్లి గ్రామంలోని బిసలమల్లప్ప గుడి వద్ద తవ్వకాలు జరుపగా మూడు చిన్న ఇత్తడి వస్తువులు, ఒక ఇత్తడి గంట లభ్యమవగా అదే సమయంలో ఎస్ ఐ రాబడిన రహస్య సమాచారం మేరకు తమ సిబ్బంది తో రైడ్ చేసి 12 మందిని అరెస్టు చేసి గుప్త నిధులు తవ్వకానికి ఉపయోగించిన ఒక జె సి బి రెండు కార్లు, నాలుగు మోటార్ సైకిళ్ళు, ఒక గునపము, ఒక గుద్దెలి, ఒక చెట్ల గుద్దెలి, రెండు పారలు అక్కడ లభ్యమైన మూడు ఇత్తడి వస్తువులు,ఒక ఇత్తడి గంటలను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. పట్టుబడిన ముద్దాయిలు: 1.బోయ నాగభూషణ, వయస్సు 45 సంవత్సరాలు, తండ్రి పేరు లింగప్ప, కుందుర్పి మండలం రుద్రంపల్లి గ్రామం, 2.బోయ బొమ్మన్న, వయస్సు 54 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ పసుపుల లింగప్ప, డోర్ నెంబర్2-97, కుందుర్పి మండలం రుద్రంపల్లి గ్రామం, 3.పసుపుల మంజునాథ్, వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ నాగభూషణ, కుందుర్పి మద్నాల్ యొక్క రుద్రంపల్లి గ్రామం, 4.సయ్యద్ అష్రఫ్, వయస్సు 47 సంవత్సరాలు, తండ్రి పేరు సయ్యద్ ఇబ్రహీం సాబ్, డోర్ నెంబర్ 19-4-393-1, బిందెల కాలనీ, అనంతపురం పట్టణం, 5.తలారి సుబ్బరాయుడు, వయస్సు 56 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ తలారి గుర్రప్ప, డోర్ నెంబర్ 13-17, కమలానగర్, అనంతపురం పట్టణం, 6.చెంచుగొల్ల వెంకటేష్, వయస్సు 49 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ పెద్దన్న, తండ్రి పేరు1-200, కె కె కాలనీ, అనంతపురం పట్టణం, 7.నజుముదీన్ , వయస్సు 45 సంవత్సరాలు, తండ్రి పేరు బదరుదీన్ కుంజు, దారుల్ హుడా, కూరంకోడు గ్రామం, కున్నికోడ్ పోస్ట్, విలకుడి పంచాయతీ, కొల్లా జిల్లా, కేరళ రాష్ట్రం, 8.ఫసలుదీన్ వయస్సు 43 సంవత్సరాలు, తండ్రి పేరు బి బదరుదీన్ కుంజు, చారువిల పుతేన్ వీడు, కున్నికోడ్ విలకుడి పంచాయతీ, కొల్లా జిల్లా, కేరళ రాష్ట్రం, 9.ఎస్ నౌషాద్, వయస్సు 42 సంవత్సరాలు, తండ్రి పేరు సైనుదీన్, ఆండియప్పీస్ పురాయిదం, జయంతి కాలనీ, వెట్టువిలపెరినాడ్ పోస్ట్, త్రిక్కడవూర్, పెరినాడ్, కొల్లం జిల్లా, కేరళ రాష్ట్రం, 10.షేక్ ఫరూక్ బాషా, వయస్సు 52 సంవత్సరాలు, తండ్రి పేరు ఖాదర్ వలి, కొవ్వూరు నగర్, అనంతపురం పట్టణం, 11.షేక్ షఫీ, వయస్సు 52 సంవత్సరాలు, తండ్రి పేరుషేక్ మొహబూబ్, డోర్ నెంబర్ 4-39, కోట వీధి, కంబదూర్ గ్రామం 12 మొహమ్మద్, వయస్సు 39 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ ఎస్ మహబూబ్ పీరా, డోర్ నెంబర్ 3-8, పద్మ టాకీస్ దగ్గర, కంబదూరు గ్రామం ముగ్గురు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయినారు.

## గంగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు



**పుట్టపర్తి జూలై 26 మనం న్యూస్ :** శ్రావణ మాసంలో తొలి శనివారం ను పురస్కరించుకుని జిల్లాలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు జరి గాయి. అన్ని ప్రధాన ఆలయాలు తెల్ల వారుజాము నుంచే భక్తులతో నిండి పోయాయి. శ్రావణ శనివారం పురస్క రించుకొని పుట్టపర్తి మండలం దిగువ చెరువుపల్లి పంచాయతీ అడవి గంగిరెడ్డిపల్లి సమీపం వద్దనున్న ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు గంగిరెడ్డిపల్లి ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యే క పూజలు నిర్వ హించారు. ఉదయం నుండే పుట్టపర్తి గోరంట్ల ఓ డి సి నల్లమాడ మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# సంతృప్తి పాలనకు ప్రజా మద్దతు

రాయదుర్గం పట్టణ పర్యటనలో పేర్కొన్నారు. సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమాన్ని శనివారం ఆయన 20, 21వ వార్డుల్లో నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రతి పేదోడి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక చేయూత అందుతోందన్నారు. గత ఎన్నికల్లో తనకు అఖండ మెజారిటీతో సత్తా చాటిన రాయదుర్గం ప్రజలు అదే సంపూర్ణ మద్దతును కూటమి ప్రభు త్వానికి అందిస్తున్నారన్నారు. వాడవాడలా, గ్రామాగ్రామానా వెంట నడుస్తూ తమ సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వెల్లువిరుస్తోన్న ప్రజా ఉత్సాహమే అందుకు నిలువెత్తు సాక్ష్యమని ఆనందం వ్యక్తపరిచారు. చంద్రబాబు పాలనతోటే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడిందన్నారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అమల్లో పెడుతున్నారని గుర్తు చేశారు. ప్రజలు భవిష్యత్తులో ఇదే విధమైన ఆదరాభిమానాలు అందిస్తూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పైతోట రామంజి,అంజి, సీనా,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, బండి చిన్న,డాక్టర్ ఛన్నవీరా,పూజారి శివ తదితరులు పాల్గొన్నారు.



## పేదల అభివృద్ధికి మార్గం - పీ4 పాలసీ

చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.పి4 మోడల్‌లో భాగంగా గ్రామ స్థాయిలో అసమానతలు తగ్గించేందుకు, వనరులను సమర్థంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదరికాన్ని తగ్గించడమే కాక, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యమని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ ఏదో రూపంలో మేలు చేసే ధోరణి పెరగాలని, ఉన్నవారు తమ శక్తి సామర్థ్యాన్ని అవసరమున్న వారికి అనుసంధానించి, పీ4 విధానాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పీ4 పాలసీ కింద “బంగారు కుటుంబాల దత్తత”, మార్గదర్శుల ఎంపిక, మరియు లబ్ధిదారుల నమోదు వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. విద్యా, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడినవారికి చేయూతనిస్తూ, వారి జీవితాలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు.ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనుకునే ప్రతిభావంతులు పేదరికం కారణంగా వెనుకబడిపోకూడదని, వారికి చేయూతనిస్తే అద్భుతాలు సాధించగలరని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి వర్గం భాగస్వామిగా మారాలని, అందరి భాగస్వామ్యంతో పీ4 మోడల్ విజయవంతం అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గంగ లక్ష్మమ్మ, లేపాక్షి తహశీల్దార్‌సౌజన్య లక్ష్మి, ఎంపిడిఓ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం . ఏపీ. గవర్నమెంట్. ఇన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ : ఈనెల 28వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాల న్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ నువాట్సఅప్‌లోపంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కుపంపిస్తున్నామన్నారు.అర్జీఇచ్చేటప్పుడుదానినికరెక్ట్‌గా దానినిపూరించాలన్నారు.రిపీటెడ్‌అర్జీదారులుపాతరసీదును తీసుకురావా లన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హలుకురులో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కేంద్ర అధ్యయన కమిటీ బృందం



– క్షేత్ర స్థాయిలో ప్రజలు లబ్దిదారుల రైతులు నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న అధికారులు



**అమరాపురం, జులై 26, మనంన్యూస్:** అమరాపురం మండలం,హలుకురు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండవ రోజైన శనివారం హలుకురు పంచాయతీ కార్యాలయంలో కేంద్ర అధ్యయన కమిటీ బృందం అధికారి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ అనుమక్క అధ్యక్షతన లబ్దిదారులతో,గ్రామాఖ్య సంఘాల మహిళలు,రైతులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంనకు సత్యసాయి జిల్లా డిడబ్ల్యూఎంఎ పిడి విజయ ప్రసాద్, ఉపాధి హామీ పథకం ఏపీడి శివానంద్ నాయక్, ఎంపీడీవో డి. రామారావు, వెలుగు ఎసి ఎస్ఆర్ నాగరాజు, ఏపీఓ శివన్న, హౌసింగ్ ఏఈ త్రిశూల్, ఏపీఎం ముత్యాలప్ప, ఐసిడిఎస్ అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి అధ్యయన కమిటీ బృందం అధికారి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం, పింఛన్ల పంపిణీ, మహిళా సంఘాల పనితీరు గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పథకాల పురోగతిని పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువుల ప్రభుత్వం అందించే పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన తెల్లవారుజామునే తమ ఇంటికి వచ్చి అధికారులు పింఛన్లు అందజేస్తున్నట్లు లబ్ధిదారులు తెలియజేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పని




పూర్తి చేసిన కూలీలతో అయన వారి సాదక బాధకాలనను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కూలీ పనులు చేస్తున్న కూలీలతో ఉపాధి హామీ పథకం ఏ విధంగా తోడ్పడు తుందన్న వాటిపై ఆరా తీశారు. ప్రతినిత్యం కులికి ఎంత వేతనం పడుతుంది అనే విషయంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చేసిన పనులకు సక్రమంగా బిల్లులు వచ్చే విధంగా చూడాలని, పని దినాలను 150 రోజులకు పెంచాలని, పని ముట్లు అందే విధంగా చూడాలని అయన సంబంధిత అధికారులకు సూచనలు,సలహాలు నిచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా తమ పిల్లలను చదివి స్తున్నామని, తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని అయితే చేసిన పనులకు కూలీ డబ్బులు సక్రమంగా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కూలీలు కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల లబ్ధిదారులతో పాటు మహిళా సంఘాల సభ్యులతో కూడా ప్రత్యేకంగా సమావేశమైనారు. మహిళా సంఘాల పనితీరు ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ ఇతర కార్యక్రమాలపై వెలుగు అధికారులతో పాటు మహిళా సంఘాల సభ్యులతో అయన చర్చించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ పర్యవేక్షణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద నిర్మించిన ఇండ్లు, గ్రామ సడక్ యోజన కింద ఏర్పాటు చేసిన సిసి రోడ్లను కేంద్ర అధ్యాయన కమిటీ బృందం వారు పరిశీలించారు. సిసి రోడ్లు వేసి ఏడాదిగడిచినకూడాబిల్లులుఅందించడంలేదని, ప్రభుత్వాలు తక్షణం బిల్లులు మంజూరుకు చర్యలు తీసు కోవాల్సిందిగాగుత్తేదారులుబృందంనుకోరారు. అదే విధంగా వివిధఅభివృద్ధికార్యక్రమాలను వారు పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ముత్యాలు, సీసీలు, ఉపాధి హామీ పథకం ఎఇ జగదీశ్,బి ఎఫ్ టి హనుమంత రాయప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు హేంద్రి, సుకుర్ఈరన్న, పీల్డ్అసిస్టెంట్లురవి,మండల సమైక్య, గ్రామాఖ్య సంఘాల సభ్యులు,అంగన్వాడీలు,రైతులు మహిళలు,కూలీలు,పెన్షన్ లబ్ధిదారులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# దేశాన్ని పరి పాలించే అన్ని అర్హతలు రాహుల్ గాంధీలో చూస్తున్నాం

సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,జులై 26,మనంన్యూస్:** భారత దేశాన్ని పరిపాలించే అన్ని అర్హతలను కాంగ్రెస్ పార్టీ అదినాయకుడు,పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలో చూస్తున్నామని మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు.శనివారం అయన సోషల్ మీడియా వేదికగా వివరించారు.శుక్రవారం రోజు ఓబీసీ సదసులో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలు మహా అద్భుతమన్నారు.ఈ దేశంలో ఉన్నటువంటి బడుగు,బలహీన వర్గాల వారికి సమాన అవకాశం రావాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు.గత 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రిజర్వేషన్‌తో సహా అన్ని హక్కులు పేదవారికీ ఇచ్చేటువంటి చట్టాలు తీసుకు వచ్చిందని రాహులు గాంధీ ప్రస్థావించడం హర్షిం చదగ్గ విషయమన్నారు.ఈ దేశంలో ఉన్న అన్ని అగ్రవర్గాల్లో ఉన్నటువంటి పేదలు కావచ్చు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మైనార్టీలు ఆర్థికంగా సాంఘికంగా రాజకీయంగా అన్ని హంగులతో ఏ విధంగా అందించాలన్న తపన రాహుల్ గాంధీలో ప్రసంగంలో తేట తెల్లమైందన్నారు.పట్టు వదలని విక్రమార్కుడిలా జన కుల గణన జరగాలి అన్న నినాదం రాహుల్ గాంధీ సొంతమన్నారు. ఆలస్యమైన కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించిందని, అందువల్ల తెలంగాణలో అద్భుతమైన ప్రశ్నావళితో డేటా తీయడం జరిగిందన్నారు. దానికంటే మేలైన రీతిలో జన కుల గణన చేయాలనికాంగ్రెస్‌పార్టీడిమాండ్ చేస్తుందన్నారు. రాహుల్ గాంధీకి అన్ని విషయాలపై సంపూర్ణమైన అవగాహన ఉంది కాబట్టే 140 కోట్ల మందికి సమ్మతి కలిగిన నాయకత్వం ఉంది అనే విషయంలో సందేశం లేదన్నారు. ఈ దేశాన్ని పాలించడానికి పూర్తి అర్హతలు గాంధీ కుటుంబ సభ్యులు ఒక్క రాహుల్ గాంధీకే ఉందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి స్పష్టంగా వివరించడం విశేషం.

# 28న జరిగే సింగల్ విండో అధ్యక్ష డైరెక్టర్ల ప్రమాణస్వీకారోత్సవంనకు తరలి రండి

– సింగల్ విండో అధ్యక్షులు గణేష్



**అమరాపురం,జులై 26,మనంన్యూస్:** ఇదే నెల 28న సోమవారం మండల కేంద్రమైన అమరాపురంలో జరిగే సింగల్విండో అధ్యక్ష,డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి తమను ఆశీర్వదించాల్సిందిగా సింగల్ విండో అధ్యక్షులు ఎన్.గణేష్ కోరారు.శనివారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 2గంటలకుమండలప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో జరిగే అధ్యక్షులు ఎన్.గణేష్,డైరెక్టర్లు దాదాపీర్, ధనుంజయల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు,హిందూపురం ఎంపి బీకే పార్థసారథి,ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు హాజరవుతారన్నారు.కావున మండలంలోని టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,పార్టీ ప్రతినిధులు,మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు,క్లస్టర్,భూత్ యూనిట్ అధ్యక్షులు,డీలర్లు టిడిపి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా అధ్యక్షులు గణేష్ కోరారు.

# బాలల సంరక్షణ మనందరి బాధ్యత

▪ బాల్యవివాహాల నిర్ములనకు మనమందరం పాటు పాడుదాం ▪ మడకశిర సీడీపీఓ నాగమల్లేశ్వరి





**మడకశిర,జులై 26,మనంన్యూస్:** బాలల సంరక్షణ మనందరి బాధ్యత నని,బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా పాటు పాడుదామని ఐసిడిఎస్ మడకశిర ప్రాజెక్ట్ సీడీపీఓ నాగమల్లేశ్వరి కోరారు. కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిరలో శనివారం బాల్య వివాహ నిరోధక కమిటీ,బాలల హక్కుల పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ టిఎస్ చేతన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి శ్రీదేవి వారి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి డిసిపిఓ మహేష్ ఆదేశానుసారం, ప్రొటెక్షన్ ఆఫీసర్లు మురళి, నాగలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ నాగమల్లేశ్వరి అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగిందన్నారు. 24 సచివాలయాల కమిటీలకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006, బాలలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం 2012, ఏపీ మోడల్ రూల్స్ జీవో ఎంఎస్ నెంబర్ 31,39, గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ యొక్క బాధ్యతల గురించి ప్రొటెక్షన్ అధికారిణి నాగలక్ష్మిస్పష్టంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. బాల్య వివాహ చట్టం, లైంగిక వేధింపుల చట్టం పై ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషన్ కేర్ మురళీధర్ వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించా రు.అదే విదంగా ఎంఇఓ శ్రీనివాస్ భాస్కర్, మడకశిర మునిసిపల్ కమిషనర్ జగదీష్, ఏపీఎంలు నాగేశ్వరి, నాగమణి, ఏఎస్ ముత్యాలన్న, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున,బాల్య వివాహ నిర్ములనలో కమిటీ బాధ్యతలను తెలియపరిచారు. బాల్యవివాహాల నిరోధన అందరి యొక్క బాధ్యతనన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కమిటీలు, బాలల రక్షణ కమిటీలు బలోపేతానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని వారు కోరారు. ఈ కమిటీలు గ్రామస్థాయి నందు ప్రతినెల నిర్దేశించిన సమయంలో సమావేశంలో జరిగినప్పుడే బాల్య వివాహాలు, బాలల చట్టాల అమలుకు అవకాశం ఉంటుందని వారు వివరించారు. బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన, చట్టాలకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో26సచివాలయం పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ అధికారులు మురళీధర్, నాగలక్ష్మి, ఓ ఆర్ డబ్ల్యూలు ప్రసన్న, మేఘన తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కోసం జమ్మానిపల్లి గ్రామంలో బొడ్డు రాయికి 108 బిందెలతో కుంభాభిషేకం

**మడకశిర,జులై 26,మనంన్యూస్:** వర్షం కోసం మడకశిర మండలం, గౌడనల్లిపంచాయతీ,జమ్మానిపల్లి గ్రామంలో శనివారం గ్రామంలోని ప్రజలు, మహిళలు,రైతులు అందరు కలసి గ్రామంలో వెలసిన బొడ్డు రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 బిందె బిందెలతో జలాభిషేకం చేసారు.వర్షం బాగా కురిపించిపంటలుబాగాపండాలని,గ్రామప్రజలుసుఖసంతోషలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించాలని వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ...మోసం గ్యారంటీ



**ఓడి చెరువు, జులై 26,మనంన్యూస్:** ఓ డి చెరువు మండలం దబురు వారి పల్లిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. ఓడి చెరువు మండలం దబురు వారి పల్లిలో శనివారందుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యేమాట్లాడుతూఅబద్ధపుహామీలతోగద్దెనెక్కిన చంద్రబాబు ఒక్కట ంటే ఒక్కటైనా ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వాన్ని ఎండబెట్టడానికి వైఎస్ఆర్పీపి కార్యకర్తలు అందరూ గట్టిగా కృషి చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో ఆడబిడ్డ నిధి గాని ఉచిత బస్సు ప్రయాణం రైతు భరోసా, సగం మందికి పైగా రాని తల్లికి వందనం వీటన్నింటినిప్రతిఇంటికివెళ్లివివరించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో , కన్వీనర్ లక్ష్మీరెడ్డి,జడ్పిటిసి దామోదర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, బీసీసెల్‌రాష్ట్ర కార్యదర్శి రాజు నాయుడు, నాయకులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, జగన్మోహన్‌చౌదరి,ఎల్లేశ్వర్,రమేష్‌నాయక్ మదన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్ నాయుడు రఘు, వెంకట రంగారెడ్డి పాల్గొన్నారు..

# దుర్గంధం వెదజలుతున్న డ్రైనేజీ నీరు

- పట్టించుకోని సంబంధిత అధికారులు



**కుందుర్పి, జూలై 26,మనంన్యూస్ :** మండల పరిధిలోని ఎన్. వెంకటం పల్లి గ్రామంలో ఎస్ సి కాలనీలో ఆర్‌డిటి పాఠశాలల ప్రక్కన గల డ్రైనేజి కాలువలో గత కొద్ది నెలలుగా వర్షం నీరు,కాలనీ నుండి అవసరానికి వాడు కొని వదలిన నీరు రెండు కలసి కలుషితమై దుర్గంధం వెదజల్లు తున్న నీరు, పట్టించుకోని సంబంధిత అధికారులు, ఈ నీరు ఇక్కడ నిల్వవుండడం వలన దోమలు, ఈగలు బాగా అభివృద్ధి చెంది పక్కాన ఉన్న నివాస ప్రాంతాల్లోకి వస్తాయని ఇక్కడ ప్రజలు తెలియజేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసిఇక్కడ అపరిశుభ్రమైన వాతావర ణాన్ని శుభ్రంగా ఉంచి ఈగలు దోమలు అభివృద్ధిచెందకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేయాలనిస్థానిక ప్రజల కోరుతున్నారు.

# 28న అమరాపురంలో మండల స్థాయి అధికారుల సమావేశం

- ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్
- తహసీల్దార్ లక్ష్మీ నరసింహం ఎంపీడీఓ రామారావులు

**అమరాపురం,జులై 26,మనంన్యూస్:** ఇదేనెల 28న సోమవారం మండల కేంద్రమైన అమరాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే మండల స్థాయి అధికారుల సమావేశంలో మండలంలోని మండలంలోని అన్నిశాఖలకుసంబంధించినఅధికారులు,సిబ్బందితప్పకహాజరు కావాల్సిందిగా తహసీల్దార్ లక్ష్మీ నరసింహ,ఎంపీడీఓ డి.రామారావు లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ హాజరవుతారాన్నారు. కావున మండలంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ నివేదికలతో తప్పక హాజరు కావాల్సిందిగా వారు కోరారు.





# ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



- రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- జులై 31వరకు మాత్రమే గడువు ఉంది
- శ్రీ సత్యసాయి జిల్లా రైతులకు ఇది మంచి అవకాశమన్న ఎమ్మెల్యే సునీత

**అనంతపురం, జులై 26 మనం న్యూస్ :** ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను ఆపద కాలంలో ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుంచి ఆర్థిక రక్షణ కల్పించే కేంద్ర ప్రభుత్వ కీలక పథకమన్నారు. ఈ పథకం ద్వారా.. తుపాను, కరవు, అకాల వర్షాలు, వరదల వంటి సహజ విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందుతుంద న్నారు. బీమా సంస్థలు నష్టాన్ని అంచనా వేసి, రైతులబ్యాంకుఖాతాల్లోనేరుగా 25 శాతం మొత్తాన్ని జమ చేస్తాయి. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో సాగవుతున్న వరి, మొక్కజొన్న, కందులు, రాగులు, ఆముదం పంటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పంటలకు కేవలం వంద నుంచి 2వందలు మాత్రమే ప్రీమియం ఉంటుంద న్నారు. అయితే మీరు ఏ పంట వేశారన్నది స్థానికంగా వ్యవసాయ అధికారులతో ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బీమా దరఖాస్తు కోసం రైతులు తమకు దగ్గర్లో ఉన్న బ్యాంకు బ్రాంచ్‌కి వెళ్లి చేయించుకోవచ్చని.. లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా మీసేవకు వెళ్లి దరఖాస్తు చేయించు కోవచ్చన్నారు. ఇందుకోసం భూమి యాజమాన్య రికార్డులు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, పంట విత్తన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. జులై 31వరకు మాత్రమే ఈ పథకం దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. మరో నాలుగురోజులుమాత్రమే గడువు ఉందని.. రైతులు త్వరగాప్రీమియంచెల్లించిదరఖాస్తు చేసుకోవాల న్నారు. పంట ధృవీకరణ పత్రాన్ని అందించడంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

# నమ్మించారు నిండా ముంచారు

బోర్డు తిప్పేసిన సహారా ఇండియా పరివార్ బ్యాంక్



**కళ్యాణదుర్గం జులై 26 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కేంద్రంగా నిర్వహణ సాగిస్తున్న సహారా ఇండియా పరివార్ బ్యాంక్ బోర్డు తిప్పేసింది. పేద ప్రజల నుండి వారం వారం డబ్బు వసూలు చేసి కోట్ల రూపాయలు కూడ పెట్టుకుని ఇక్కడ పనిచేసే ఇద్దరు ఉద్యోగులు పరారైన ఉదంతం వెలుగు చూసింది. మోసపోయిన ఖాతాదారులు శనివారం కళ్యాణ దుర్గం పట్టణ సీఐ యువరాజు ను ఆశ్రయించారు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు 2021లో కళ్యాణ దుర్గంలో సహారా ఇం డియా పరివార్ పేరుతో స్థాపించిన బ్యాంకు ప్రతినిధులు పేద మధ్యతరగతి ప్రజల నుండి వారం వారం డబ్బు వసూలు చేశారు. ఐదు సంవత్సరాలకు ఫిక్స్ డిపాజిట్ చేస్తే రెట్టింపు మొత్తాన్ని ఇస్తామని నమ్మ పలికారు వారం వారం కంతులు కట్టితే ఆ డబ్బులు మీ ఖాతాకు జమ చేస్తామని ఐదు సంవత్సరాల తర్వాత రెట్టింపు మొత్తం ఇస్తామని చెప్పడంతో చిరు వ్యాపారులు దినసరి కూలీలు పొదుపు చేయడానికి ముందుకు వచ్చారు.బ్యాంకులో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు ఆంజనేయులుసలాంస్థానికులుకావడంతో ఖాతాదా రులుకూడాఇష్టపూర్వకంగానేవారంవారం కంతులు చెల్లించుకుంటూ వచ్చారు.తోపుదు బండిపై అరటి పండ్ల వ్యాపారం చేసే వెంకటేశులు ఏకంగా రూ.20 లక్షల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి ఐదు సంవత్సరాల తర్వాత రెట్టింపు మొత్తాన్ని అడగడానికి వెళితే మీ అకౌంట్ ను ఆన్లైన్ చేశామని త్వరలోనే చెల్లిస్తామని నమ్మబలి కారు రిజర్వ్ బ్యాంక్ సమ్మతంతో స్థాపించిన మా బ్యాంకు నుండి మీ మొత్తం కచ్చితంగా వస్తుందని చెప్తూ వచ్చాను.సుమారు200మందికి పైగా ఖాతాదా రులు సదరు బ్యాంకులో రూ. 2 కోట్ల వరకు డిపాజిట్‌రూపంలోనూవారంకంతులు చెల్లించినట్లు తెలుస్తోంది.బాధితుల ద్వారా పిర్యాదు అందడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు పరారీలో ఉన్న ఇద్దరు ఉద్యోగుల కోసం గాలిస్తున్నారు.

# నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి



**గుత్తి రూరల్ జులై 26 (మనం న్యూస్) :** గుత్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నవోదయం 2.0 లో భాగంగా గుత్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె ఉమాదేవి వారి సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం గుత్తి మండలం లోని పి ఎర్రగుడి గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి 12 లీటర్ల నాటు సారా మరియు కర్ణాటక రాష్ట్రానికి చెందిన 106 (90 ఎమ్ ఎల్) మద్యం ను స్వాధీనం చేసుకోని కర్నూలు జిల్లా తుగ్గలి గ్రామానికి చెందిన ఎరుకల పద్మావతి పై కేసు నమోదు చేసి గుత్తి మేజిస్ట్రేట్ వద్ద రిమాండ్ నిమిత్తమై హాజరు పరచడ మైనది.నకిలీ మద్యం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం,నాటుసారా తయారు చేసిన, అమ్మకం చేసిన, రవాణా చేసిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు అందించాలని తెలిపారు. పై తెలిపిన నేరాలకు పాల్పడిన యెడల అట్టి వ్యక్తుల పై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకొనబడును అని వాడు తెలియజేశారు. ఈ దాడులలో గుత్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. ఉమాదేవి,సబ్ ఇన్స్పెక్టర్ పి. గోపాల్, హెడ్ కానిస్టేబుళ్ళు సి. వెంకట నారాయణ,నాగవేణి వెంకటేషులు, నరసింహ రాజు, కానిస్టేబుళ్లు శివయ్య, సునీత పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2025 సీజన్ లో వివిధ పంటలు సాగుచేసిన రైతులకు పంట భీమా పాలసీలు

మండల వ్యవసాయాధికారి విజయ్ కుమార్



**కుందుర్పి, జూలై 26,మనం న్యూస్ :** ఖరీఫ్ 2025వ సంవత్సరంలో వివిధ పంటలు సాగు చేసిన మండల రైతులకు వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్నా , బీమాలను పొందాలని రైతులకు తెలియజేస్తున్నారు. 1.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన భీమా పథకం 2.పునర్వ్య వస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద వివిధ పంటలకు భీమా/ప్రీమియం వివరాలు (1) పప్పుధాన్యాలకు (కంది, శెనగలు, తూర్) భీమా మొత్తం ఎకరానికి రు,,20,000/- రైతు కట్టవల సిన ప్రీమియం ఎకరానికి రు,,80/-(2) ఎర్ర మిరప (బ్యాడిగ)భీమా మొత్తం రు,,90,000/- రైతు కట్టవలసిన ప్రీమియం రు,, 576/- ఎకరా నికి. (3) జొన్నలు , ఎకరానికి భీమా మొత్తం రు,,21000/-, రైతులు కట్టవలసిన ప్రీమియము రు,,84/-(4) మొక్కజొన్న, ఎకరానికి భీమా మొత్తం రు,,33000/- రైతు కట్ట వలసినది ఎకరానికి రూ,132/-(5) వరి, ఎకరానికి భీమా మొత్తం రూ,,41000/- రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరానికి రూ,,164/-(6) ఆముదం, ఎకరానికి భీమా మొత్తం రూ,,20,000/- రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరాకు రూ,,80/- 2025ఆగస్టు 15 లోపు పై ప్రధాన మంత్రి ఫసల్ భీమా క్రింద ఎంపిక చేసిన పై పంటలకు రైతులు ప్రీమియంచెల్లించాలి. 2.పునర్వ్యస్థీకరించిన వాతావ రణ ఆధారిత పంటల భీమా పథకం క్రింద పంట/ భీమామొత్తము/ ప్రీమియం ఎకరాకు : 1)ప్రత్తి - రూ,38000/-, రూ,1140 2) వేరుశెనగ, 32000/- రూ 640/-3) దానిమ్మ,75000/- రూ 3750/- 4) బత్తాయి,55000/-రూ 2750/ 5) టమాటా,32000/- రూ1600/- 6) అరటి, 60000/- రూ 3000/-పై విధంగా ప్రీమియంను ఈ నెల 31లోగా బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న రైతులు బ్యాంకుల్లోబ్యాంకుల్లో లోన్లు తీసుకోనని రైతులు కామన్ సర్వీస్ కేంద్రాల్లో చెల్లించాలి. రైతులు ఏ పంట వేస్తే అపంటకే ప్రీమియం చెల్లించాలి, అదే పంటకే పంట నమోదు చేసు కోవాలి. అదనపు సమాచారం కొరకు మండల వ్యవసాయాధికారి, రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించ వలయు నని తెలియ చేయడమైనది.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల విధుల పట్ల సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్

**రాయదుర్గం జూలై 26 మనంన్యూస్ :** మున్సిపల్ ఇంజనీర్ కార్మికుల వీధుల పట్ల సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్. ఈ మేరకు రాయదుర్గం పురపాలక సంఘంలో ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న కార్మికుల పనుల మార్పుపై సానుకూలంగా స్పందించి నటువంటి మున్సిపల్ కమిషనర్ కు కార్మికులు అందరూ తరఫున తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం తెలిపారు. శనివారం ఇంజనీరింగ్ కార్మికుల పని విభజనపై కమిషనర్‌తో మాట్లాడేం దుకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా నాయకులు రాయదుర్గానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ కాల్ ద్వారా కార్మికుల సమస్యలపై కమిషనర్‌తో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం సంప్రదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ కాల్ ద్వారా కమిషనర్ స్పందించా రన్నారు మొన్నటి వరకు ఏ ప్రదేశంలో అయితే కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఆ కార్మికులను పనులను ప్రదేశాలను మారుస్తూ కమిషనర్ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అదేవిధంగా గతంలో ఏ చోట అయితే ఇంజనీరింగ్ కార్మికులు పనిచేసే వారో అదే చోట అదే విధులను వారికి అప్పగించాలని, కార్మికులకు ఎటువంటి ఇబ్బందులను కలగజేయరాదని కమిషనర్‌కు విన్న వించుకున్నారు. అందుకు సాను కూలంగా స్పందించినటు వంటి కమిషనర్



తప్పకుండా కార్మికులను యధా విధిగా వారు చేస్తున్న పనులను వారికి అప్పగిస్తూ వారి యధా స్థానంలోనే విధులకు పంపుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తమ విన్నపానికి స్పందించినటువంటి మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు రాము తిప్పేస్వామి మల్లేష్ తిప్పేరుద్ర నరసింహులు మైలారి సీనప్ప ఇస్మాయిల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

– ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో నాయకులు



**చిలమత్తూరు, జులై 26, మనంన్యూస్:** హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంలోని ఎమ్మెల్యే బాలకృష్ణతోనే సాధ్యమని చిలమత్తూరు టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, అసెంబ్లీ రైతు సంఘం అధ్యక్షుడు తిప్పారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ పేర్కొన్నారు. టీడీపీ అధినాయకత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని సోమగట్ట పంచాయతీ కొక్కొవాండ్లపల్లిలో శనివారం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి లబ్దిదారులకువివరించారు. గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి, పలగలపల్లి సురేంద్ర, ఆలయ ధర్మకర్త రామాంజనేయులు, డి. రంగప్ప, బూత్ కన్వీనర్లు రంగనాథ్, సదాశివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ




**రాప్తాడు, జూలై 26, మనంన్యూస్:** రాప్తాడు నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే పరిటాల సునీత ,ఇన్చార్జ్ ధర్మవరం మురళి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని తేదేపా మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. శనివారం రాప్తాడు తెదేపా కార్యా లయం లో క్లస్టర్ , బూత్ లెవల్ ఇన్ చార్జులు వంద శాతం సుపరి పాలన కార్యక్రమంపూర్తిచేసినసందర్భంగాసన్మానించారు. నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండగాఉంటుందనిసూచించారు. సర్పంచులుసాకే తిరుపాలు, సీనయ్య, నరేష్, గోపాల్,కృష్ణయ్య,నారాయణస్వామి,వెంకట్రాముడు, జయ రాముడు, నారాయణస్వామి,సీనా,రామకృష్ణ,స్వర్ణక్క,ప్రతాప్‌నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ. 65 లక్షలు మంజూరు

**రాప్తాడు జూలై 26 మనంన్యూస్:** రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం అభివృద్ధికి,పనుల పునరుద్ధరణ కోసం, రూ.65లక్షల 60వేలు దేవాదాయ శాఖ నిధులు మంజూరైన సందర్భంగా వెంకటాపురంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు హృదయ పూర్వక కృతజ్ఞతలు భోగినేపల్లి గ్రామ పెద్దలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో భోగినేపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట



**నల్లచెరువు జులై 26 మనం న్యూస్ :** మండల పరిధిలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, కదిరి వాల్మీకి విద్యాసంస్థల అధినేత వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి మురళీకృష్ణ,అర్చకులు నాగరాజు, ఆంజనేయ దాస్ లు పూర్ణ హారతితో ,డప్పు వైద్యాలతో వారికి ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిఎమ్మెల్యేకుస్వామివారిదర్శనంఇచ్చి,తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే భక్తులకు స్వామివారి దర్శనార్థం ఏర్పాటుచేసిన క్యూలైన్లను, తాగునీటి సౌకర్యాలను, అన్నదాన కార్యక్రమాలను పరిశీలించారు. భక్తులు ఎటువంటిఅసౌకర్యాలకుగురికాకుండాఆలయఅధికారులు ఏర్పాట్లు జాగ్రత్తగా చూసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీ బీకే పార్థకు కృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానం

**సోమందేపల్లి జూలై 26 మనం న్యూస్ :** ఆగస్టు 22న సోమందేపల్లి మండల కేంద్రంలో శ్రీ వేణుమాధ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంగం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకోబోతున్నామని అందుకోసం ముఖ్యులుగా ఎంపీపీ పార్థసారథిని ఆహ్వానిస్తూ ఆహ్వానం పత్రికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నామని అక్కడ జరుగు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రుల వద్దని కోరడం



జరిగింది కచ్చితంగా హాజరవుతామని ఎంపీపీ పార్థసారథి తెలిపినట్లు వివరించారు అదేవిధంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవును కృష్ణాష్టమి వేడుకలు భాగస్వాములు కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించడం హాజరై శ్రీకృష్ణుని కృపకు పాత్రులు గదరని కోరినట్లు యాదవ సంఘం నాయకులు తెలియజేశారు వీరికి దృశ్యాలవాలతో బొకేలతో సన్మానించి సాధారణంగా ఆహ్వాన పత్రికలను అందజేసి కచ్చితంగా రావాలని మండల యాదవ సంఘం నాయకులు విన్నవించుకున్నారు ఈ సందర్భంగా మండల యాదవ సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, ప్రచార కార్యదర్శి రమేష్ యాదవ్, యూత్ కమిటీ అధ్యక్షులు మైలారి యాదవ్ ,మాజీ అధ్యక్షులు శివ శంకర్ యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ,మాజీ కోశాధికారి ధనుం జయయాదవ్,మాజీఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్ ,ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు


# వడియ రాజుల సంక్షేమ సంఘం ఏర్పాటు

**ఓడి చెరువు, జులై 26,మనంన్యూస్:** మండల కేంద్రంలోని పిఏసిఎస్ గోడౌన్లో శనివారం వడ్డెర సోదరులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండలంలోని దిగువపల్లి కి చెందిన జరిపిటి ప్రసాద్ అనారోగ్య కారణంగా మృతి చెందడంతో నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వడియ రాజుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఇడగుట్ట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా యు. చంద్ర, ఉపాధ్యక్షులుగా దండగల చెన్నకేశవులు, కోశాధికారిగా దండగల గంగులప్ప, కార్యనిర్వాహక కార్యదదర్సులు గా జెరిపిటి గంగరాజు, మల్లెల విజయ్ కుమార్, దేరంగుల చలపతి, గౌరవ అధ్యక్షులుగా ఇడగుట్ట వీరాంజనేయులు, గౌరవ సలహాదారులుగా కుంచెపు శ్రీనివాసులు తో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ..వడ్డెర్ల సమస్యల పరిష్కారానికి, హక్కులను పరిరక్షించేందుకు కమిటీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇంటెలిజెన్స్ అధికారులు మరణం అత్యంత బాధాకరం

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,జులై 26,మనంన్యూస్:** యాద్రాది జిల్లా,చౌటుప్పల్ మండలం, భైతాపురంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇంటెలిజెన్స్ అధికారులు చక్రదరరావు, శాంతా రావు,మరణం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు రఘువీరారెడ్డి తన సంతాపం వ్యక్తంచేసారు. సోషల్ మీడియా వేదికగా అయన మృతుల పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించి కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు పెద్దాయన తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. ప్రమాదంలో గాయపడిన మరో అధికారి,డ్రైవర్ త్వరగా కోలుకోవాలని రఘువీరారెడ్డి భగవంతుడిని ప్రార్థించారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం

**కుందుర్పి, జూలై 26,మనంన్యూస్:** మండల కేంద్రంలో శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, దేవినేని ధర్మతేజ ఆదేశాల మేరకు శనివారం ఇంటింటికి టీడీపీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గడప గడపకువెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలుప్రభుత్వం పరిపాలనగురించి ప్రజలనుఅడిగి మనటీడీపీడిజిటల్ యాప్లోనమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 179వ బూత్‌ఇంచార్జ్ ఆరూడప్ప ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనటం జరిగింది.



## భాష్యం పాఠశాలలో తల్లిదండ్రులకు ఆటలపోటీలు



**హిందూపురం జులై 26 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని భాష్యం పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్స్ డే నిర్వహించి వారికి ఆటల పోటీలను నిర్వహించారు, ప్రాథమిక విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆటలను చక్కగా ఆడారు, వ్యాపార వేత్తలుగా, ఉద్యోగస్తులుగా, గృహిణులుగా, తమ సమయాన్ని కేటాయిం చేవారు పాఠశాలలో చిన్నారుల లాగా ఆటల పోటీలను ఆస్వాదించారు విద్యార్థుల తల్లిదండ్రులు, వారు మాట్లాడుతూ తమకు బాల్యం గుర్తుకు వచ్చిందని చిన్నప్పుడు తాము ఆడుకున్న ఆటలు గుర్తుకొచ్చాయన్నారు, వారికి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రియేషన్ గేమ్స్ ను ఆడించారు, పేరెంట్స్ డే సందర్భంగా ఆటలు ఆడించడం వల్ల తమకు మానసిక ఉల్లాసం కలిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నివారణపై గోరంట్ల ఈవో స్పెషల్ డ్రైవ్



**గోరంట్ల జూలై 26 మనంన్యూస్ :** ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గోరంట్ల మేజర్ పంచాయతీ ఈవో సుబ్రమణ్యం శనివారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడుతున్న పలు దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో కలిసి శనివారం ఉదయమే పట్టణంలోని పలు పాల డైరీలలో విక్రయిస్తున్న కవర్లను పరిశీలిస్తూ ఇప్పటికే నోటీసులు ఇచ్చామని అయినప్పటికీ కొందరిలో మార్పు రాలేదని ఇప్పటికైనా ప్రమాదకరమైన ప్లాస్టిక్ వాడకాన్ని మానేయాలని లేనిపక్షంలో జరిమానాలు ఉంటాయని వ్యాపార లైసెన్సుల సైతం రద్దు చేస్తామని ఆయన సుతి మెత్తగా వ్యాపారులకు హెచ్చరించారు. పాల డైరీ లకు వచ్చే వారిని పాలకు స్టీల్ క్యారియర్లు వాడాలని ఈవో సుబ్రహ్మణ్యం సూచించారు.

## ఏపీ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే వీరాంజనేయులు



**అనంతపురం, జుల్కై 26 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే వీరాంజ నేయులును ఎన్నుకున్నారు. ఎరుకల జాతి అభివృద్ధి కోసం, ఎరుకల జాతి ఐకమత్యం కోసం, జాతి హక్కుల సాధన కోసం, సామాజిక సేవా దృక్పథంతో, అభివృద్దే ధ్యేయంగా.. జాతి ఉనికిని, ఆత్మగౌరవాన్ని కాపాడుట కోసం, సంఘం బలోపేతం చేయుట కోసం రాష్ట్ర అధ్యక్షులు కుంభ రాంబాబు కమిటీ సమిష్టి నిర్ణయం మేరకు జాతికి, సంఘానికి అవసరమని భావించి ఏపీ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే వీరాంజనేయులును ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సమిష్టి నిర్ణయంతో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తాను ఎల్లవేళలా సంఘం బలోపేతానికి కృషి చేస్తానని సాకే వీరాంజనేయులు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు కుంభ రాంబాబుకు, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ సాకే చిరంజీవికి, తన తోటి రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హలో మాల...చలో అనంత

– మాలల ఆత్మీయ సమ్మేళన గోడ ప్రతులు విడుదల – ఐక్యత ర్యాలీ జూలై 21, 10 గంటలకు మాలలు తరలిరండి



**అనంతపురం, కలెక్టరేట్ జూలై 26 మనం న్యూస్ :** మాలల ఆత్మీయ సమ్మేళనం, ఐక్యతా ర్యాలీని విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి రామ్మూర్తి, జిల్లా అధ్యక్షులు కె.వి చలపతి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ గెస్ట్ హౌస్ లో శనివారం గోడ ప్రతులు విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో దాదాపు రెండు లక్షల మంది మాలలు ఉండగా, అసలు మాలలే లేరంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న కుహనా రాజకీయ నాయకులను, అధికారులను కనువిప్పు కలిగించేందుకు కోసమే ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా నే మాలల సమ్మేళన కార్యక్రమం నిర్వహించదల్చినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమాలను మాలల ఐక్యత కోసమే నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన అనేక సంక్షేమ పథకాలలో తమకు వాటా దక్కించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకులకు అధికారులకు కనువిప్పు చేస్తామన్నారు. ప్రతి మాల కళాకారులైన ఉరుములు, కొమ్ము కళాకా రులకు ప్రభుత్వం ద్వారా పదివేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోనూ మాలలకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ మాకంటూ ఓ ప్రత్యేకమైన కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాపై జరుగుతున్న దాడులను మేము అడ్డుకొని చట్టపరంగా న్యాయాన్ని కోరుతామన్నారు. రాష్ట్రంలో మాలలపై జరుగుతున్న అట్రాసిటీ కేసులను నేరుకారుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. మాలలకు సంబంధించి ప్రతి కుటుంబానికి ప్రభుత్వం మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలలో మాలలకు ప్రత్యేక స్మశాన వాటికమంజూరుచేయాలన్నారు. ఎస్సీకార్పొరేషన్, అనంతపురం మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఈ మూడింటిలో ఉన్నటువంటి షాపింగ్ కాంప్లెక్స్ లో కొన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి వారిని తొలగించి కొత్తవారికి ప్రాధా న్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ లలో మాల, మాదిగల దామాషా ప్రకారంగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షుడు యాడికి సురేష్, ఒక్కు ఓబుల రాజు, సుపాదము, బిల్లాఅజయ్ కుమార్ యాడికి బాలమునయ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి చెట్లు - పచ్చదనానికి ప్రగతికి మెట్లు




**హిందూపురం జులై 26 (మనంన్యూస్) :** స్థానిక మండల పరిధిలోని గోళ్ళాపురంలో వున్న సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం. మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం సిబ్బందితో కలసి గోల్లాపురం గ్రామంలో 100 చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపురం సర్పంచ్ దేవరాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎర్రస్వామి, మహిళా పోలీసు మీన, శివాలయం చైర్మన్ చంద్ర శేఖర్, బాబు, కుమార్, అంజి, ప్రభాకర్, మంజు, సూర్య ఫౌండేషన్ శశాంక్, వేణుగోపాల్, రాజేష్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిడగల్లు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి శ్రీ శనీశ్వర స్వామి ఆలయాల్లో ఘనంగా ప్రారంభమైన శ్రావణమాసం పూజలు

**అమరాపురం, జులై 26, మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, మండల కేంద్రమైన అమరాపురంలో వెలసిన శ్రీ శనీశ్వర దేవాలయాలలో శ్రావణమాసం తొలి శనివారం పూజలు ఘనంగా ప్రారంభం అయినట్లు దేవస్థానముల ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్ తెలిపారు. ఉదయం స్వామి వార్లకు వివిధ అభిషేకములు జరిపి, కుంకుమర్చనలు చేసి, ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలు, పట్టణ వాసులే కాక, మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, కర్నాటక, ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## సూగూరు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో 90 రోజులు శిక్షణ పూర్తి

**హిందూపురం జులై 26 (మనంన్యూస్) :** శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో సూగూరు నందు ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో 72 మంది మహిళలు 90 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ శనివారము నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా 5000 కుట్టు మిషన్ లను దాదాపుగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం సూగూరు నందు ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు 90 రోజులు పూర్తి చేసుకోవడంతో త్వరలోనే సర్టిఫికెట్లను ఎంఎల్ఏ చేతుల మీదుగా ఇప్పించడం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకురుబకార్పోరేషన్‌డైరెక్టర్‌పరిమళ, రాష్ట్రఅంగన్వాడీకార్యదర్శి వెంకటలక్ష్మి, జిల్లా అధ్యక్ష రాలు విజయలక్ష్మి, హనుమంతు, మోదా శివ, టీఎంసీ గంగులయ్య, మెప్మా సీఓలు, ఆర్పీలు మరియు మహిళలు తది తరులు పాల్గొన్నారు.



## బాల్యం ఆరంభ దశలో విద్యకు పునాదులు వేయాలి

– సిడిపిఓ శాంత లక్ష్మి

**గోరంట్ల జూలై 26 మనంన్యూస్ :** బాల్యం అమూల్యమైనదనీ ఈ దశలో విద్యకు పునాదులు వేస్తే బాల బాలికలు విద్యలో ఎంతో రాణిస్తారని, సోమందేపల్లి సిడిపిఓ శాంత లక్ష్మి తెలిపారు. గోరంట్ల మండలం కమ్మవారి పల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం ఈసీసీ ఈడేను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ముఖ్య అతిథిగా హాజరై, బాల బాలికల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతినెల నిర్వహించే ఈ కార్యక్రమానికి బాల బాలికల తల్లిదండ్రులు హాజరు కావాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అన్ని రకాల డో మైన్స్ సంబంధించిన ఫ్రీ స్కూల్ మెటీరియల్ ను ప్రదర్శించారు. పిల్లల మేధస్సు అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎలా ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసిడిపిఓశాంతలక్ష్మితోపాటుసూపర్వైజర్ మంజుల, కమ్మవారిపల్లి అంగన్వాడి కార్యకర్త సునీత, బాల, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఓ వైపు పేదరిక నిర్మూలన.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి

- ఇదే నినాదంతో అందరం కష్టపడి పని చేద్దాం
- అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- ధర్మవరంలో పీ4, విజన్ -2047పై కీలక సమావేశం
- పేరూరు జలాశయంకు నీరందించాలన్నదే లక్ష్యమన్న ఎమ్మెల్యే సునీత




**ధర్మవరం, జూలై 26 మనం న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో ఓ వైపు పేదరిక నిర్మూలన చేస్తూ.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా పని చేద్దామని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో పీ4, రాప్తాడు నియోజకవర్గం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రామమోహన్, ఆర్డీఓ మహేష్ తోపాటు నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్ఆర్ఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందులో అత్యంత ప్రధాన్యతగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పేరూరు రిజర్వాయర్ వరకు 54 కి.మీ.ల సాగునీటి కాలువ, సోమరవాండ్ల పల్లి రిజర్వాయర్ నిర్మాణం ముఖ్యమైందన్నారు. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల పరిధిలో 1011.08 ఎకరాల భూమిని సేకరించగా ఇందులో కేవలం 95.16 ఎకరాలకు 5.20 కోట్ల రూపాయలు రైతులకు అందిందని.. మిగిలిన 915.92 ఎకరాలకు నేటి ధరల ప్రకారం చెల్లించాల్సి ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాలమధ్యలో రైతులకు చెందిన, ఎలాంటి పంటలు సాగు చేయని సుమారు 4 వేల ఎకరాల బీడు భూములున్నాయని.. ఈ భూముల్లో హార్టీకల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కనగానపల్లి మండలంలో సోలార్ మరియు పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామం, జాతీయ రహదారి సమీపంలో సుమారు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని.. వాటిలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోరుచిక్కుడు పరిశ్రమ కోసం నిర్మించిన నిర్మాణాలను ఉపయోగంలోకి తేవాలని, రామగిరి బంగారు గనులను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పించడం, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఒక ప్రత్యేక త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయాల్సి ఉందన్నారు. రాప్తాడు ఆటో నగర్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పండమేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, నడిమివంక రక్షణ గోడ నిర్మించేలా, రైతులకు, చేతి వృత్తుల వారికి ఉపయోగపడేలా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గ దర్శులను గుర్తించాల్సి ఉందన్నారు. నియోజకవర్గానికి చెందిన చాలా మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అలాంటి వారికి కార్యక్రమాన్ని వివరించి.. పేద కుటుంబాల ఉన్నతి కోసం పని చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



# 'భాష్యం'లో పేరెంట్స్ డే వేడుకలు



**అనంతపురం, జుల్కె 26 మనంన్యూస్** : నగరంలో జీసస్ నగర్‌లో గల భాష్యం విద్యాసంస్థల్లో పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి తన జీవితంలో తల్లిదండ్రుల యొక్క పాత్ర ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరిస్తూ వారి ప్రసంగాన్ని సాగించారు. ఈరోజుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు చరవాణి ఇచ్చి ఆడుకోమని చెబుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు రోజు కొంత సమయాన్ని కేటాయించాలని, విద్యార్థులకు నైతిక విలువలు ప్రతి ఒక్క తల్లి తండ్రి నేర్పించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు మొదటి గురువు తల్లి అని, రెండవ గురువు తండ్రి అని, తర్వాత విద్య నేర్పిన ఉపాధ్యాయుడు అని, కనుక ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవించాలని, వారి కష్టాలను తెలుసుకొని బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలని, సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని కోరారు. స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించి తల్లిదండ్రులకు బహుమతులు కూడా అందించారు. తల్లిదండ్రులకు పేరెంట్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, సీఈఓ అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం షకీలా బేగం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీడీపీ కార్యకర్త జెరిపిటి ప్రసాద్‌కు ఘన నివాళి

**ఓడి చెరువు, జులై 26,మనం న్యూస్ :** ఓడి చెరువు మండలం దిగువపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త జెరిపిటి ప్రసాద్ ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. శనివారం ప్రసాద్ స్వగ్రామానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రసాద్ లేని లోటు ఆ కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి, అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# మాజీ సైనికుల ఇంటి వద్దకే అవేర్నెస్ కార్యక్రమం



**కళ్యాణదుర్గం జులై 26 మనంన్యూస్ :** కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా కళ్యాణదుర్గం కు విచ్చేసి మాజీ సైనికులకు వృద్ధులకు వితంతువులకు అవేర్నెస్ కల్పించి ఇంటి వద్దకే సేవలు అందించడానికి అనంతపురం జిల్లా సైనిక్ బోర్డు కార్యాలయం వారు సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ టి తిమ్మప్ప, అధ్యక్షతన కళ్యాణదుర్గం పట్టణంలోని పార్వతి నగర్ లో శనివారం రోజున పట్టణంలోని మాజీ సైనికుల అసోసియేషన్ కార్యాలయంలో మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి ఉపాధ్యక్షులు దత్తయ్య జాయింట్ సెక్రెటరీ ప్రాంగణ స్వామి, కమిటీ సభ్యులు శ్రీనివాస మూర్తి జి రామాంజనరెడ్డి ఉమాపతి ఆధ్వర్యంలోనియోజకవర్గంలోనిమాజీసైనికుల వృద్ధులు వితంతువులు వారి సమస్యలను ఇల్లు వద్ద కే విచ్చేసి మాజీ సైనికులకు అవేర్నెస్ ఇచ్చిన అనంతపురం జిల్లా సైనిక్ బోర్డ్ అధికారులు మాజీ సైనికుల పెన్షన్ సంబంధిత స్పార్స్,గుర్తింపుకార్డు డిపెండెంట్ కార్డు,మరియు హౌస్ టాక్స్ ఎక్సంప్షన్ ఎలా పొందాలి అనే విషయాల గురించి చక్కగా వివరించారు పి పి ఓ, లో ఏవైనా కరెక్షన్ పేరు పుట్టిన తేదీ ఆధార్ మొదలైనవి ఇలా మార్చుకోవాలని వివరించడం జరిగినది తదుపరి వృద్ధాప్యాలకు ఐడెంటి కార్డు డిపెండెంట్ కార్డ్, జిల్లా సైనిక్ బోర్డ్ ఆఫీసర్ టీ తిమ్మప్ప చేతుల మీదుగా అందించడం జరిగినది కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులను శాలువా పూలమాలతో సత్కరించడం జరిగినది జిల్లా సైనిక్ బోర్డ్ గిరీష్ అనిల్ కుమార్ ఫక్రుద్దీన్ కళ్యాణదుర్గం నియోజకవర్గం మాజీ సైనికులు సైనిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అంజన్న ఆలయంకు పోటెత్తిన భక్తులు



**డి. హీరేహాళ్ జూలై 26 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం మురడి ఆంజనేయ స్వామి ఆలయంకు మొదటి శ్రావణ శనివారం కావడంతో భక్తులు పోటెత్తారు. ప్రతి సంవత్సరం వచ్చే శ్రావణ మాసంలో సోమ, మంగళ, శుక్ర, శనివారాలకు ఓ ప్రత్యేక ఉంది. ఈ నెలలో ఈ వారాల్లో స్వామి వారిని దర్శించుకుంటే పుణ్యఫలం దక్కుతుందని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో శ్రావణ మొదటి శనివారం కావడంతో కర్ణాటక, ఆంధ్ర, ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పుణ్యక్షేత్రాన్ని పెద్ద ఎత్తున సందర్శించి స్వామివారిని దర్శిం చుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు. శ్రావణ శనివారం కావడంతో స్వామివారికి వేకువజామునే సుప్రభాతాలతో గంగి పూజ, పుష్పా లంకరణ తో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం మొదలు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారని ఎండోమెంట్ అధికారి నరసింహారెడ్డి అర్చకులు పవన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవో నరసింహారెడ్డి ఎంపీటీసీ గంగాధర మాట్లాడుతూ ప్రతి ఏటాలాగానే శ్రావణమాస వేడుకలలో భాగంగా వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వామివారిని దర్శించుకునేందుకు బారికెడ్లు ఏర్పాటు చేసి సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఓ క్రమ పద్ధతిలో భక్తులు స్వామి వారిని దర్శించుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులు ఇబ్బ ంది పడకుండా పోలీస్ సిబ్బంది సహాయంతో భక్తుల దర్శనానికి ఆటంకం కలగకుండా గట్టి బందో బస్తు ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు.బాల మేధావి ఇంగ్లీష్ మీడి యం స్కూల్ నుండి విద్యార్థులు వాలంటీర్‌గా పని చేశారు. భక్తులు తెచ్చిన వాహనాలకుఇబ్బందికలగకుండా పార్కింగ్, అలాగే వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్అధికా రి నరసిం హారెడ్డిఎంపిటిసి గంగాధర సర్పంచ్ గంగప్ప చిన్నవేరా ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది బాలమేధవి విద్యార్థులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మనం ఎఫెక్ట్

## స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు

**డి. హీరేహాల్ జూలై 26 మనంన్యూస్ :** ఈనెల అనగా జూలై 15 మంగళవారం ప్రమాదకరంగా మారిన బొమ్మనహాల్ ప్రధాన రహదారి అనే శీర్షికను మనం దినపత్రికలో ప్రచురించిన కథనానికి ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. మండలంలోని దేవగిరి క్రాస్ వద్ద నుండి బొమ్మనహాళ్ వరకు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిన గుంతలను గుర్తించి జెసిబి సహాయంతో వాటిని పూర్తిగా పూడ్చే చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన అధికారులకు, మనం దినపత్రికకు ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

